SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 46 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 25 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## సీజేఐగా జస్టిస్‌సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

- రాష్ట్రపతి చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ
- ప్రధాని మోదీ, పలువురు కంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌హాజరు
- హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు



04

## సమయమివ్వండి



### ఆయుధాలు వదిలేస్తాం..

- మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు
- మావోయిస్టుల లేఖ

04

### మరో 15మంది లొంగుబాటు

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి



కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు.

08



## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అధికారులతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్

02

"మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతు న్నానన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు."



## చదువుతోనే భవిష్యత్

### కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్

- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి

అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం

- గతంలో ఎవరు సీఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- సొంత నియోజకవర్గం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



**కొడంగల్, నవంబరు 24:** కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామ న్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా

మిగతా 2 లో



త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు.



## ఎకరం 137.25 కోట్లు

కోకాపేటలో తిరగరాసిన రికార్డులు


.. వివరాలు 2లో



## నేడు అయోధ్యకు ప్రధాని


రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

.. వివరాలు 2లో



### ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

.. వివరాలు 4లో



## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

### అన్ని వివరాలతో అమలకు సన్నద్ధం

- జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి :** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్

మిగతా 5 లో

## పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్

### ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు అంబటి రాంబాబు కౌంటర్

రైతుల సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే నెయ్యి వివాదం

తిరుమల లడ్డూ ప్రసాదంపై డ్రామాలు ఆపాలంటూ హితవు

పలు అంశాలపై పవన్ మౌనాన్ని ప్రశ్నించిన అంబటి

.. వివరాలు 5లో





# సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

## సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

**హైదరాబాద్,నవంబరు 24 :** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# ఎకరం 137.25 కోట్లు

## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు



**హైదరాబాద్,నవంబరు 24 :** హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ. 137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ. 137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ. 1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు. కాగా, నియోపోలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# నేడు అయోధ్యలో ప్రధాని పర్యటన

## రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

**అయోధ్య,నవంబరు 24:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల 9వ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధాన్యం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు

# డబుల్ ఇళ్ల పేరుతో వసూళ్లు

**సంగారెడ్డి,నవంబరు 24:** సంగారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని పేదలను నమ్మించి ఓ వ్యక్తి మోసం చేశాడు. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేటకు చెందిన బీహెచ్ఈఎల్ ఉద్యోగి ప్రసన్న కుమార్‌పై బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. జోష్ బ్రదర్ అనే మధ్యవర్తి ద్వారా పరిచయమైన ప్రసన్న కుమార్.. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ. 3 లక్షల నుంచి నాలుగైదు లక్షలు వసూలు చేశాడని పేర్కొంటున్నారు. మొత్తం 69 మంది దగ్గర నుంచి రూ. రెండు కోట్ల 50 లక్షల రూపాయల వరకు మోసం చేశాడని ఆరోపణలు చేస్తున్నారు. అయితే, జోష్ అనే వ్యక్తి ద్వారా డబ్బులను ప్రసన్న కుమార్ దండుకున్నాడు.. 2021 నుంచి నేడు, రేపు ఇప్పిస్తామంటూ ప్రసన్న కుమార్ మాయమాటలు చెప్తున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. అయితే, కిష్టారెడ్డిపేటలోని ప్రసన్న కుమార్ ఇంటికి వెళ్తే వాచ్‌మెన్, కుక్కలతో దాడి చేయించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ లో బీహచ్ఈఎల్ ఉద్యోగి ప్రసన్నకుమార్ పై ఫిర్యాదు చేశారు. జోష్‌ను నిలదీయగా ప్రసన్న కుమార్ కే మొత్తం డబ్బులు ఇచ్చానని చెప్తున్నాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

మొదటి పేజీ తరువాయి

తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్‌లో 5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ. 103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ. 5.83 కోట్లు, పాఠశాలల్లో 23



అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ. 3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ. 3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ. 1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ. 1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ. 1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ. 4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ. 4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ. 2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ. 60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ. 4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## అధికారులతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,నవంబరు 24:** మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చెల్లెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం



చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

# వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

## పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు



**నిజామాబాద్, నవంబర్ 24:** మద్యం సేవించి తరచూ వేధిస్తున్న భర్తను ఇద్దరు భార్యలు కలసి మట్టుబెట్టారు. దారుణంగా హత్య చేశారు. ఆయన ఇద్దరు భార్యలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవక్కపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవక్కపేటకు చెందిన మలవత్ మోహన్ (42)కు ఇద్దరు భార్యలు కవిత, సంగీత ఉన్నారు. మోహన్ తరచూ మద్యం తాగుతూ.. భార్యలతో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి వారిద్దర్నీ గదిలో బంధించాడు. దీంతో విసిగిపోయిన భార్యలిద్దరూ అతడిని వదిలించుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం.. సోమవారం ఉదయం పెట్రోల్ కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మోహన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో మంటలు అంటుకొని మోహన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు. మృతుడి సోదరుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈఘటన గ్రామంలో సంచలనం రేపింది. సర్వత్రా ఇదే అంశంపై చర్చించారు. భార్యల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# తమిళనాడులో రోడ్డు ప్రమాదం

## రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం

**చెన్నై, నవంబర్ 24:** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





# మాదాపూర్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్టివేత

## దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఎస్‌వోటి పోలీసులు

**హైదరాబాద్,నవంబరు 24:** మాదాపూర్ జోన్ పరిధిలో ఎస్ఓటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టివేశారు. సోమవారం మొదట మాదాపూర్‌లో 41కిలోల గంజాయి, 15గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలంనుమాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మూడు చోట్ల డ్రగ్స్ రాకెట్ ను బస్ట్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా మొదటి కేసుకు సంబంధించి డ్రగ్స్ పట్టివేతకు సంబంధించిన వివరాలను వెల్లడించిన మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల రూపాయల విలువ చేసే 1.170 గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గౌండ్ల బాల మురళి కృష్ణ(38) అనే వ్యక్తి చుట్టు పక్కల దుకాణాల్లో సప్లై చేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చినట్లు గుర్తించారు. హరీష్, సాయి కృష్ణ, సాయి మణికంఠ అనే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి ఒక లక్ష 50 వేల విలువ చేసే 15 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. మూడో కేసులో కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు డీసీపీ రీతిరాజ్. వెస్ట్ బెంగాల్ నుంచి తెచ్చిన గంజాయిని.. హైదరాబాద్ లో బీహార్ కూలీలకు అమ్ముతున్నారని తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి అమ్ముతున్నారని చెప్పారు. ఈ కేసులో మిథున్ బర్మాన్, సడెన్ రాయ్, రీజల్ ÷క్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారినుంచి 21లక్షల రూపాయల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పోరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్, నవంబర్ 24 :** జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరే ఓటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



**కరీంనగర్,నవంబరు 24:** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చె లేస్తుంది

**నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు**
**ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు**
**మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్**




**హైదరాబాద్, నవంబరు 24:** వనపర్తి, నవంబర్24: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత రెచ్చిపోయారు. వనపర్తిలో మీడియాతో ఆమె మాట్లాడారు. నిరంజన్‌రెడ్డి అవినీతి, అన్యాయం అంతులేకుండా పోయిందన్నారు. బీసీలు, ఉద్యమకారులు తమపై నిరంజన్‌రెడ్డి పెట్టిన కేసుల గురించి చెప్పుకుని కళ్లలో రక్తం వచ్చేలా ఏడుస్తున్నారని కవిత అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే, మంత్రి అయి ఒకటి కాదు మూడు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని ఆమె ఆరోపించారు. కృష్ణా నది మీ ఫామ్‌హౌస్‌ల కోసమే పోయిందని నిరంజన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించలేదని ఆమె ప్రశ్నించారు. నిరంజన్‌రెడ్డి అవినీతి కేసీఆర్‌కు తెలియదా? అని నిలదీశారు. అవినీతి పైదాకా వెళ్లకుండా హరీశ్‌రావు కాపాడారా? అని ప్రశ్నించారు. అవినీతి గురించి కేసీఆర్‌కు తెలిస్తే నిరంజన్‌రెడ్డికి టికెట్ ఇవ్వరని కాపాడారా? అని ఆమె హరీశ్‌రావును నిలదీశారు. ఇప్పుడు అవినీతిని కేసీఆర్ దృష్టికి మీడియా ముఖంగా తీసుకెళ్తున్నట్టు కవిత తెలిపారు. పుచ్చు, చచ్చు వంకాయని తన గురించి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతున్నారని కవిత అన్నారు. తండ్రి వయసులో ఉన్నారు కాబట్టి, చాలా మర్యాదగా, గౌరవంగా చెబుతున్నానన్నారు. ఇంకోసారి తన గురించి ఎక్కువ, తక్కువ మాట్లాడితే.. తండ్రి వయసని కూడా చూడనన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చె లేచిపోతుందని నిరంజన్‌రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. ప్రజల సమస్యలపై మాట్లాడుతుంటే ఎందుకంత భయమని ఆమె ప్రశ్నించారు. భూదాహానికి అంతు వుండాలి కదా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు మనిషి కాబట్టే కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోలేదని నమ్ముతున్నట్టు ఆమె చెప్పారు. తన పని తాను చేసుకుంటున్నట్టు కవిత తెలిపారు. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్‌కు వనపర్తిలో భవిష్యత్ లేదన్నారు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

**రెండేళ్లలో 720 మంది రైతుల ఆత్మహత్య**
**కవిత తనపై ఎందుకు విమర్శలు చేస్తోందో**
**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం**



**వనపర్తి, నవంబరు 24:** రైతుల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు పూర్తి చేసుకోబోతోందని.. ఈ కాలంలో 720 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సోమవారం వనపర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 10 శాతం పనులు పూర్తి చేస్తే అయిపోతుందని.. కానీ పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకుండా తనపై దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఒక్కసారి కూడా కవితపై పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు తనపై సోషల్ మీడియాలో కావాలనే బ్లేమ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఎవరిని సంతోషపెట్టాలని తనపై ఎందుకు దూర్భాషాలాడుతుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కక్ష పూరితంగా ఎవరి మీద కేసులు పెట్టించ లేదన్నారు. ఒక వేళ అలా ఏమైనా ఉంటే నిరూపించాలని అంతేకాని అసత్య ఆరోపణలు చేయవద్దని కవితకు సూచించారు. తాను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించానని గుర్తు చేశారు. కానీ వాటిని తాను ప్రచారం చేసుకోలేదన్నారు. తాను గతంలో న్యాయవాదిగా ఉన్నప్పుడు పెబ్బేరు సంత భూమి విషయంలో 2003, 2007లో పూజారులకే చెందుతుందని తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. కానీ తాను కబ్జా చేశాననడం అసత్య ప్రచారమన్నారు. పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా తాను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశానంటూ కవిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. తమ పార్టీ ఇప్పుడు అధికారంలో లేదని.. తనపై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలంటూ ప్రత్యర్థులకు ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సైతం కేసీఆర్‌ను కానీ.. ఆయన పార్టీ జెండాను కానీ వదల లేదన్నారు. తండ్రి వయస్సు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటికి పిలిపించుకుని మాట్లాడుతున్నావంటూ కవితపై నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమలాంటి నలుగురు, ఐదుగురిపై విషం చిమ్ముతున్నావని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.




# ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

**కీలక సమాచారం రాబట్టిన పోలీసులు**

**హైదరాబాద్,నవంబరు 24 :** ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్కలతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చె÷–లలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిప÷–టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశి।బి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిట్ వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

# డబ్బా ప్రచారం ఇకనైనా ఆపేయండి

**సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు హితవు**



**హైదరాబాద్, నవంబర్ 24:** మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామనే డబ్బా ప్రచారాన్ని ఇకనైనా ఆపేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అప్పుల పాలయ్యాం మొర్రో అని మొత్తుకుంటున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 13 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి భోజనం పెడుతున్నప్పటికీ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదనతో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం నాడు ఆందోళనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా వేంపూర్‌కు చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సరఫరా చేసే బియ్యం మొత్తం ప్లాస్టిక్ లెక్క ఉంటున్నాయని తెలిపారు. పిల్లలకు ఏమన్న అయితే మమ్మల్నే అంటారు కదా అని ఆవేదన చెందారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు భోజనం కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా పెట్టడం లేదని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మాకు జీతాలు పెంచి, సమయానికి జీతాలు, బిల్లులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి గత సంవత్సరం నుంచి జీతాలు, బిల్లులు ఇవ్వకపోవడంతో రూ.2లక్షల అప్పు చేసి, నా ఇల్లు తాకట్టు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్నానని పేర్కొన్నారు.

# ఆ లింక్‌లపై క్లిక్ చేయొద్దు

**సైబర్ మోసాలపై సజ్జనార్ కీలక సూచనలు**



**హైదరాబాద్, నవంబర్ 24:** హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ డిజిటల్ భద్రతపై మరోసారి గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. వ్యక్తిగత డేటా దుర్వినియోగం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద ముప్పుగా మారిందని, ప్రజలు తమ సమాచారం ఆన్‌లైన్‌లో ఎలా వాడబడుతుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సోమవారం తన ఎక్స్ అకౌంట్ ద్వారా వరుస పోస్టులు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. ఇంటర్నెట్‌లో ఉచిత కంటెంట్ పేరిట కనిపించే చాలా లింకులు వాస్తవానికి సైబర్ నేరగాళ్ల వలలేనని ఆయన తెలిపారు. ఒక్క క్లిక్‌తో ఎంజాయ్ చేస్తా.. అనుకునే అలవాటే భవిష్యత్తులో తీవ్ర సమస్యలకు కారణమవుతుందని అన్నారు. డబ్బు కంటే వ్యక్తిగత డేటానే అసలైన విలువైన ఆస్తి అని, ఒకసారి అది దొంగిలించబడితే తిరిగి పొందటం దాదాపు అసాధ్యమని హెచ్చరించారు. ఆన్‌లైన్ మార్కెట్‌లో వ్యక్తిగత డేటా కొనుగోలు, అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయని, దాన్ని క్యాష్ చేసుకోవడానికి సైబర్ నేరగాళ్లు నకిలీ సైట్లు, అనుమానాస్పద యాప్స్, పైరసీ లింకులు, ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫారాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని చెప్పారు.

# త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

**రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ ■ కొడంగల్‌లో రేవంత్ వెల్లడి**

**కొడంగల్,నవంబర్24 :** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్లలె వెలుగు బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.




## సంపాదకీయం

# ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమీలేయర్!

ఎస్సీలలో క్రిమీలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమీలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వంగా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమిలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రీమిలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహారిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేక పోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సిందు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రీమిలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

# ఆయుధాలు వదిలేస్తాం.. సమయమివ్వండి

## మావోయిస్టుల లేఖ

- మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు



**విజయవాడ, నవంబర్ 24:** వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

## మరో 15మంది లొంగుబాటు

**రాయ్‌పూర్, నవంబరు 24:** మావోయిస్ట్‌ల లొంగుబాటు కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# తిరుచానూరులో వైభవంగా రథోత్సవం



**తిరుపతి,నవంబర్24:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# సీజేఐగా జస్టిస్‌సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

## రాష్ట్రపతి చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ


ప్రదాని మోదీ, పలువురు కంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌హాజరు

హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ,నవంబరు 24:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.






# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

**ముంబై, నవంబర్ 24:** ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ముంబయి నుంచి డెహ్రాడూన్ కు బయల్దేరిన ఇండిగో 6ఇ5032 విమానాన్ని మార్గం మధ్యలో ఆకస్మాత్తుగా ఓ పక్షి ఢీకొంది. అప్రమత్తమైన పైలట్.. వెంటనే విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ క్రమంలో విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికార ప్రతినిధి ఒకరు అధికారికంగా వెల్లడించారు. ఆ సమయంలో విమానంలో సుమారు 186 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రత్యామ్నాయంగా మరో విమానం ద్వారా సర్వీసును పునరుద్ధరించింది ఎయిర్‌ఇండియా. ఈ స్వల్ప విరామంలో ప్రయాణికులకు విమానయాన సిబ్బంది అల్పాహారం అందించినట్టు అధికారులు తెలిపారు.


# రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

## ఆనాటి విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్

**న్యూఢిల్లీ, నవంబర్ 24:** అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు.022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

మొదటి పేజీ తరువాయి



గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి వెళ్లాలి

**అమరావతి :** రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించాలని, సుపరిపాలన ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాసంస్థల ఆమోదం తప్పనిసరి అని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పనులకు సైతం ఇదే నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి సమర్థంగా వెళ్లాలని, దీని కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజామోదం మేరకే పనులు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాల్లో గ్రామసభల అనుమతి లేకుండా ఎటువంటి పనులూ ప్రారంభించవద్దని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు నుంచి పౌరసేవల లభ్యత వరకు ప్రతి అంశంలోనూ జవాబుదారీతనం అత్యంత కీలకమని, దీనిపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా 'కెపాసిటీ బిల్డింగ్' కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మస్థాయిలో విశ్లేషణ జరగాలని సీఎం అన్నారు. ఇటీవల మొక్కజొన్న, పత్తి, అరటి రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం సమర్థంగా పరిష్కరించి గిట్టుబాటు ధర కల్పించిందని గుర్తుచేశారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెరుగుతుందని, డేటా ఆధారిత నిర్ణయాలతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**త్వరలో 'అవేర్' యాప్.. సాంకేతికతకు పెద్దపీట**

ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. వాతావరణ హెచ్చరికలతో పాటు మొత్తం 42 రకాల కీలక సమాచారాన్ని ప్రజలకు నిరంతరం అందించేందుకు 'అవేర్' యాప్‌ను త్వరలో విడుదల చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలన్నీ 'డేటా లేక్'కు అనుసంధానం కావాలని, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్నెట్ బ్యాండ్‌విడ్త్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం రూపొందించిన యాప్ ద్వారా రోజువారీ తనిఖీలు చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, భద్రతా ఏర్పాట్లను అధ్యయనం చేసి, ఆ నమూనాను ఇతర ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో ఎయిర్ క్వాలిటీ సెన్సార్లు ఏర్పాటు చేసి, ఆ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు.

సుపరిపాలన అంశాలపై డిసెంబరులో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఒక ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని, అధికారుల్లో పాలనా నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు

### ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి... విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్




**విజయవాడ :** బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని విద్యాసశ్శాఖ మంత్రి లోకేశ్ సూచించారు. అప్పుడే వారి తెలివితేటలు రాణిస్తాయని అన్నారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్

### రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి అచ్చన్న

**విజయవాడ :** గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోని ఘంటశాలలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో నని కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతులను రోడ్డును పడేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మన సీఎం చంద్రబాబును విమర్శిస్తుంటే బాధేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల భక్తుల విశ్వాసం

# దెబ్బతీసిన వైసీపీ

### ఆనాటి బోర్డు అకృత్యాలతో కల్తీలడ్డూ వ్యవహారం

### ఎక్స్ వేదికగా వార్తను పోస్టో చేసిన పవన్ కళ్యాణ్

**అమరావతి :** వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019–24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదువులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు. వారందరి నమ్మకాన్ని గత పాలక మండలి వమ్ము చేసింది. మన విశ్వాసాల్ని విచ్ఛిన్నం చేసిందని పవన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఏలూరు జిల్లాలో పవన్ పర్యటన



**ఏలూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథ పురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనర సింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కళ్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కళ్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# పవన్ కళ్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్



**అమరావతి :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ఆ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు పవన్ ట్వీట్‌కు కౌంటర్ ఇచ్చారు. "రాష్ట్రంలో రైతులు పంట నష్టాలతో, అప్పుల భారంతో కుంగిపోతుంటే, చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడటానికి మీరు మరోసారి డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరపైకి తెచ్చారు. పంట అమ్ముకుంటే కోత ఖర్చులు కూడా రావని రైతులు పొలాల్లోనే పంటను వదిలేసి రోడ్లపై పారబోస్తుంటే, వారికి మద్దతు ధర, నష్టపరిహారం కోసం పోరాడాల్సింది పోయి.. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగి వార్తలను పక్కదారి పట్టిస్తున్నారు. మీరు, చంద్రబాబు కలిసి తప్పుడు ప్రచారాలు చేయడంలో, వాటిని ప్రజలతో నమ్మించడంలో గోబెల్స్‌ను కూడా మించిపోయారు. ఈసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలనే లక్ష్యంగా చేసుకున్నారు. గతంలో రాష్ట్రంలో 30,000 మంది మహిళలు అదృశ్యమయ్యారని, సుగాలి ప్రీతి మృతికి మా పార్టీ వాళ్లే కారణమని ప్రచారం చేశారు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యాక మీరు మౌనంగా ఉండటాన్ని చూస్తే, అవన్నీ కేవలం తప్పుడు ప్రచారాలేనని మీరే నిరూపించారు. ఈ నెయ్యి వివాదం కూడా ఆ కోవలోనిదే.

**సంచలన ట్వీట్లు చేసే ముందు మీరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి:**

నెయ్యి ట్యాంకర్లు లడ్డూ తయారీ కేంద్రంలోకి వెళ్లాయా? లేదా? నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు నిర్ధారణ అయిందా? లేదా?సిట్ విచారణ జరుగుతుంటే, అధికారిక ల్యాబ్ రిపోర్టులు విడుదల చేయకుండా ఎంపిక చేసిన లీకులు ఎందుకు బయటకు వదులుతున్నారు? విశాఖలో టీడీపీ నేతలతో సంబంధమున్న 200 టన్నుల నిషేధిత బీఫ్ పట్టుబడితే ఎందుకు మౌనంగా ఉన్నారు? మీ ప్రభుత్వం వచ్చాక టీటీడీ గోశాలలో వందల ఆవులు చనిపోతే ఎందుకు మాట్లాడలేదు? మీ నిర్లక్ష్యం వల్ల తిరుమలలో ఆరుగురు, సింహాచలంలో ఏడుగురు భక్తులు మరణిస్తే ఎందుకు స్పందించలేదు? చంద్రబాబు హయాంలో వినియోగించిన ట్యాంకర్ల గురించే ఇప్పుడు మాట్లాడుతూ, మమ్మల్ని నిందించడం ఏమిటి? మా హయాంలో కేజీ నెయ్యి ధర రూ. 326 అయితే అవినీతి అన్న మీరు, చంద్రబాబు హయాంలోని రూ. 276, రూ. 295 ధరల గురించి ఏం సమాధానం చెబుతారు?తిరుమల క్షేత్రం డైవర్షన్ పాలిటిక్స్ చేసే వేదిక కాదు. ప్రజల విశ్వాసం పవిత్రమైనది, అది చంద్రబాబుకు రాజకీయ కవచం కాదు" అంబటి రాంబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గోరి కొత్తపల్లి నవంబర్24( సమయం న్యూస్) :** గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9వ, 10వ తరగతులను పరిశీలించి, విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని సూచించారు. తదుపరి తరగతుల్లో డిజిటల్ బోధన విధానాలు వినియోగిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డిజిటల్ పరికరాలను సమర్థంగా ఉపయోగించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా గౌతమ్ అనే విద్యార్థి యూనిఫాం ధరించకపోవడాన్ని గమనించి యూనిఫాం ఎందుకు ధరించలేదని కలెక్టర్ అడగగా, "ఈరోజు నా బర్త్డే సార్" అని విద్యార్థి చెప్పడంతో ఆ విద్యార్థికి జిల్లా కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అతనిని అభినందించి భవిష్యత్తులో మంచి విద్యార్థిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద్, పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన.



**హన్మకొండ నవంబర్24( సమయం న్యూస్) :** బల్దియా పరిధి 62, 63 డివిజన్ లలో స్టాంప్ డ్యూటీ నిధులు రూ.1 కోటి 30 లక్షలతో నిర్మించనున్న సి సి రోడ్ లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రజాలి డిఈ రాగి శ్రీకాంత్, ఏఈ విజయ లక్ష్మీ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి పర్సనల్ డైరెక్టర్ కి సన్మానం



జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా.. ఇప్పటివరకు వివిధ హోదాలో ఎస్సి ఉద్యోగుల కోసం అందించిన సేవలను గుర్తింపుగా మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానించారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు పర్సనల్ డైరెక్టర్ ఛాంబర్ లో ఆయను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

**మహబూబాబాద్, నవంబర్.24( సమయం న్యూస్).:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్, కంపెనీ నందు కేంద్ర మేనేజర్ ఉద్యోగాల ఎంపిక కై అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు మహబూబాబాద్ జిల్లాలో తమ ప్రాంత పరిధిలో ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 26.11.2025 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఆ పైన చదువుకున్న స్త్రీ పురుష అభ్యర్థులు బైక్ డ్రైవింగ్ తప్పనిసరిగా కలిగి ఉండి అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 26.11.2025 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, కురవి రోడ్, అడ్రస్ నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో సంప్రదించగలరని ఈ సందర్భంగాఅధికారి పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, నవంబర్ 24:( సమయం న్యూస్ ):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులివ్వ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 203 విన్నపాలు



**హైదరాబాద్, నవంబర్ 24( సమయం న్యూస్) :** సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 203 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 75 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 128 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 52, సికింద్రాబాద్ జోన్ 22 , శేరిలింగంపల్లి జోన్ లో 10, ఎల్బీనగర్ జోన్ 31, చార్మినార్ జోన్ లలో 10 ,ఖైరతాబాద్ జోన్ లో 3 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆడిషన్ కమిషనర్లు రఘు ప్రసాద్, సుభద్రా దేవి,వేణుగోపాల్, సత్యనారాయణ, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధులను జవాబుదారీ తనంతో పకడ్బందీగా నిర్వర్తించాలి

● **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, నవంబర్ 24:( సమయం న్యూస్ ):** ప్రభుత్వ విధులను అధికారులు జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు సంబంధిత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజావాణికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అందించిన ఫీడ్ బ్యాక్ నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓకు సూచించారు. ప్రతి జిల్లా అధికారి తనకు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేస్తూ ఆహార నాణ్యత, కిచెన్, పరిసరాలు ఇంప్రూవ్ చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, వి.ఐ.పి. కార్యక్రమాల సమయంలో ప్రోటోకాల్ తప్పిదాలు ఉండవద్దని, వి.వి.ఐ.పి. కార్యక్రమాల షెడ్యూలింగ్ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, జిల్లా అధికారులు తమ వద్ద ఈ సమాచారం ఎప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాము

● **సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్ సి. సంతోష్**



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 24 :** గజ్వేల్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ మహిళా టీం ప్రధాన కార్యదర్శి రజియా బేగం గారి భర్త మొహమ్మద్ ఆజం దురదృష్టవ శాత్తు కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది అయితే ఇట్టి విషయం తెలుసుకున్న తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌలి రజియా గారిని పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం అందించడం జరిగింది అలాగే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో నడుపుకునే అన్నలకు రోజువారీ కార్యక్రమాలకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉండడంచే రజియా కుమారుడు అయినా కరీం గజ్వేల్ ఆటో యూనియన్ మెంబర్ తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త అవడంచే కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ ఆర్థిక సహాయం అందించి తన తొడ్పాటు ఎప్పటికి ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తను ఎన్ సి ఆర్ కుటుంబం మొదటి నుండి కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ క్లిష్ట సమయంలో మా కుటుంబానికి అండగా ఉండి 10, 000/- వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గా ప్రసాద్, కే శివకుమార్ ఎఫ్ ఎఫ్ యు సభ్యులు ఎండి అరీఫ్ మ్. సంతోష్ పాల్గొన్నాం

# తరీగొప్పుల మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

- పలు తనిఖీ లు, పరిశీలన లు చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్..
- ప్రతి మహిళ కి...సారి(రే )
- కొనుగోళ్లులో వేగం పెరగాలి
- పక్కాగా రికార్డులు..
- నాణ్యమైనవే ఉపయోగించాలి
- మెనూ ప్రకారం భోజనం ...
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**తరిగొప్పుల నవంబర్24( సమయం న్యూస్)** :సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తరిగొప్పుల మండలం లో పలు తనిఖీ లను నిర్వహించి... ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారుముందుగా నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్ర మాన్ని పరిశీలించి...ప్రతీ మహిళ కి చీర అందాలని. .పంచాయతీ సెక్రటరి కి కలెక్టర్ పలు సూచనలు చేసారుఅనంతరం అబ్దుల్ నాగారం లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి... పలు రిజిస్టర్ లను పరిశీలించారుఏ రోజుకి ఆ రోజు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని...ఎక్కువ రోజులు కేంద్రాలలో పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలగజస్తే చర్యలు తప్పవని హెచ్చరించారుకొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు

ఆతరువాత అదే గ్రామ పంచాయతీ లో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు గౌరవ ంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు వడ్డీ లేని రుణాలు,యజమానులను చేసేందుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామనిచెప్పారు. దీనితో వారి కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతిని, వ్యాపార లక్షణాలని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.చివరగా కేజీవీబీ ని సందర్శించి.. మధ్యాహ్న భోజనం కి ఉపయోగించే ప్రతీ వస్తువు ని కలెక్టర్ పరిశీలించి..సరుకులను ఎప్పటికప్పుడు తాజా గా తెప్పించుకోవాలని.... మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు దిక్సూచి కార్యక్రమంలో భాగంగా... నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో అందరికి హెల్త్ కార్డు లు వచ్చాయా... లేదా అని... అలాగే అందులో పొందుపరిచిన టెస్ట్ లను చేసారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు

# జీడి సారయ్య పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

## గజ్వేల్ బ్రాహ్మణ సంఘం



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 24 :** జీడి సారయ్య అనే వ్యక్తి ఇటీవల తను పాడిన పాటలో బ్రాహ్మణులను కించపరిచే విధంగా పదాలను ఉపయోగించాడు. బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా వారు వ్యవహరించారు. ఇలాంటి నాస్తికవాదులు కుల మతాలను రెచ్చగొడుతూ సమాజంలో చీడపురుగులుగా వ్యవహరిస్తున్నారు. ఇలా బ్రాహ్మణులపై దాడి చేయడమంటే మన సనాతన ధర్మం పై దాడి చేసినట్లే. ఈ విషయంలో జీడి సారయ్యను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తరపున అధ్యక్షులు దేశపతి శంకర శర్మ, ప్రధాన కార్యదర్శి, రేబల్లి రవీందర్ రావు, కోశాధికారి విఠాల కృష్ణమూర్తి, న్యాయ సలహాదారులు అష్టకాల కిరాణసాగర్ రావు, వి. వి. రమణ తో పాటుగా సమాఖ్య సభ్యులు మధురావు, మోహన రావు, మోహనశర్మ తదితరులు కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ లో సి.ఐ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నియోపోలిస్ ఈ-ఆక్షన్ల తొలి దశలో రికార్డు స్థాయి బిడ్ విలువలు



**హైదరాబాద్, నవంబర్ 24(సమయం న్యూస్) :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ నియోపోలిస్కు సంబంధించిన తొలి సెట్ ఈ-ఆక్షన్లను విజయవంతంగా ప్రారంభించి, హైదరాబాద్ను భారతదేశంలో అత్యంత చురుకైన మరియు పట్టుదల గల రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా మరింత బలపరిచే చారిత్రాత్మక ఫలితాలను సాధించింది. 2025 నవంబర్ 03న ఈ-ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల, అనంతరం నవంబర్ 17 (ఆఫ్లైన్) మరియు నవంబర్ 20 (ఆన్లైన్) తేదీలలో నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశాలకు లభించిన విశేష స్పందన - ఇవన్నీ కలసి, నేడు నియోపోలిస్ స్కైలైన్ను అలంకరించే హోర్డింగ్కు తగిన ఫలితాలను అందించాయి.

ముఖ్యమైన రెండు భూమి ముక్కలు ు ప్లాట్ 17 (4.59 ఎకరాలు) మరియు ప్లాట్ 18 (5.31 ఎకరాలు) ు వరుసగా ఎకరాకు ₹136.50 కోట్లు మరియు ₹137.25 కోట్లు అనే రికార్డు ధరలకు ముగిశాయి. పోల్చి చూస్తే, 2023లో జరిగిన నియోపోలిస్ ఆక్షన్లలో సగటు ధర ఎకరాకు సుమారు ₹73 కోట్లు. ప్రస్తుత ఫలితాలు భూ విలువల్లో 87% పెరుగుదలను సూచిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారుల విశ్వాసం ఈ కారిడార్పై ఎంతగా పెరిగిందో, అలాగే ఇది హైదరాబాద్లోని తదుపరి అత్యంత ప్రాధాన్యమైన గమ్యస్థానంగా ఎలా ఎదుగుతోందో స్పష్టంగా చూపిస్తుంది. పోర్టల్లో ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 2:00 వరకు జరగవలసిన వేలంలో 10 మంది ప్రముఖ జాతీయ-స్థానిక డెవలపర్లు తీవ్ర పోటీ పడ్డారు. ఉత్సాహభరితమైన బిడ్డింగ్ మధ్యాహ్నం 4:00 గంటలకు మించి కొనసాగింది. ప్లాట్ 18ను మొదటగా అర్బన్ వెంచర్స్ సొంతం చేసుకోగా, వెంటనే వజ్రా హౌసింగ్ ప్రాజెక్ట్స్ ప్లాట్ 17 విజేతగా నిలిచింది. ఈ రెండు వేలాల ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మొత్తం ₹1,356 కోట్ల మొనిటైజ్డ్ రెవెన్యూ లభించింది. వేలం ప్రక్రియను విజయవంతంగా అమలు చేయడంలో సంయుక్త సమన్వయం, అలాగే వేలం ముందు దశలో అందించిన సలహాలు కీలక పాత్ర పోషించాయి. కుష్మన్ % వేక్ఫీల్డ్ చేసిన ప్రాథమిక సన్నాహక పనులు, మార్కెట్ అవుట్రీచ్ను బలోపేతం చేయడంతో పాటు బిడ్డర్లకు సమాచారం ఆధారిత పాల్గొనడాన్ని సాధ్యంచేశాయి.ఈ ఘన ఆరంభంతో, రాబోయే నవంబర్ 28, డిసెంబర్ 03 (నియోపోలిస్), మరియు డిసెంబర్ 05 (గోల్డెన్ మైల్) తేదీల్లో జరిగే ఈ-ఆక్షన్లు రియల్ ఎస్టేట్ మరియు డెవలప్మెంట్ వర్గాల నుండి మరింత ఆసక్తి మరియు పోటీని ఆకర్షించనున్నాయి.

# కల్లూరు లో 125 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం, నవంబర్ 24: (సమయం న్యూస్ ) :**జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో గల కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, తల్లాడ మండలం కు చెందిన మొత్తం 125 మంది లబ్ధిదారులకు సుమారు 35 లక్షలు రూపాయలు విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , కల్లూరు ఏఎంసి చైర్మన్ నిరజా , సత్తుపల్లి పట్టణ చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ లు, కల్లూరు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహ విద్యార్థులు వనభోజన కార్యక్రమం



**కొడంగల్ మున్సిపల్(మం)నవంబర్,24(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో గల ప్రభుత్వ ఎస్సీ బాలుర మరియు బాలికల వసతి గృహ విద్యార్థులు వనభోజన కార్యక్రమాన్ని పట్టణంలోని మున్సిపల్ పార్కులో నిర్వహించడం జరిగింది . విద్యార్థులకు భోజన వసతి తో పాటు ఆటలు పాటలు పచ్చని ప్రకృతిలో ఒకరోజు గడపడం జరిగింది ఈ కార్యక్రమంలో ASCDO పాండు, వసతి గృహ సంక్షేమ అధికారులు హనుమంత్ రెడ్డి, వరలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు

# పుస్తె -మట్టెలు పంపిణి చేసిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 24 :** సూరంపల్లి గ్రామం, దౌల్తాబాద్ మండలానికి చెందిన మున్నూరు కాపు పేదింటి ఆడ బిడ్డ వర్గంటీ అనిత నాగేష్ కుమార్తె అక్షయ కు హైదరాబాద్ వాస్తవ్యులు నిమ్మ శంకర్ దాతృత్వ స్వభావంతో పుస్తే మట్టెలను మున్నూరుకాపు సంఘం గజ్వెల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ చందా నర్సింలు ద్వారా అందజేసినారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు కుల భాంధవ్యులు గంగిశెట్టి నర్సింలు, నాయిని సందీప్, బారు అరవింద్, అల్వాల యాదగిరి,పిడిచేడ్ శ్రీనివాస్, చిందం రాజయ్య, వర్గంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



**నసురుల్లాబాద్ నవంబర్24( సమయం న్యూస్).:** బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ షెట్కర్ గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశీష్ సంగ్వాన్ గారు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి గారుప్రారంభోత్సవం అనంతరం నసురుల్లాబాద్ మండల సముదాయ ప్రాంగణంలో నియోజకవర్గ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, మహిళలు.

# సెంట్రల్ జోన్ నూతన డీసీపీగాగా బాధ్యతలు చేపట్టిన దారా కవిత



వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా దార కవిత కవిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ పరిధి లోని అధికారులు సిబ్బంది నూతన డీసీపీగా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. డీసీపీ కవిత హైదరాబాద్ సైబర్ విభాగం పని చేస్తూ బదిలీపై సెంట్రల్ జోన్ డీసీపీగా నియమించబడ్డారు

# అనారోగ్యంతో మరణించిన మల్లేశం కుటుంబానికి బిజెపి నాయకుల చేయూత



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 24 :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, ఆర్అండ్అర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందినశివలింగ్ మల్లేశం ముదిరాజ్ వయసు 25 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది మృతునికి భార్య, ఆరు నెలల బాబు, తల్లి ఉన్నారు. తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పల్లెపహాడ్, భారతీయ జనతాపార్టీ, నాయకులు మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు 50కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, బీజేపీ ప్రధానకార్యదర్శి నరసింహ ముదిరాజ్, మాట్లాడుతూ... మల్లేశం మృతి ఆ కుటుంబానికి తీరని లోటు ఇంత చిన్న వయసులో అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అని తెలిపారు మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయజనతా పార్టీ యువమోర్చా సోషల్ మీడియా కో- కన్వీనర్ సందరి రాజు, శక్తి కేంద్ర సహ ఇన్చార్జి శివలింగ బాలరాజు, మరియు 196, బూత్ అధ్యక్షులు గుప్తా రామకృష్ణ, బిజెపి నాయకులు మడుగురి కరుణాకర్, మడుగురు సురేష్, శివలింగ్ స్వామి శివలింగ్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి

**● ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే పోచారం**



**బాన్సువాడ,నవంబర్24 (సమయం న్యూస్)** కామారెడ్డి జిల్లానస్రుల్లాబాద్ మండలంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, స్తానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రారంభంలో "ఆలయన వెలసిన ఆ దేవుని రీతి – ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి" పాటను వినిపించారు. అనంతరం మహిళలకు బొట్టు పెట్టి చీరలు, సారెలను అందజేశారు. పాల్గొన్న మహిళలందరికీ భోజన వసతులు కల్పించారు.కార్యక్రమంలో ప్రసంగించిన సురేష్ శెట్కర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "కోటి మందికి కోటి చీరలు" కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని, ఇందులో భాగంగా 48 వేల చీరలను మండలాలవారీగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల గౌరవం, సాంప్రదాయ విలువల పరిరక్షణ, ఆత్మ విశ్వాసం పెంపు దిశగా ఈ పంపిణీ ఉపయుక్తమవు తున్నదని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత మరియు స్వయం సమృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

**నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. అనంతరం సముదాయ ప్రాంగణంలో ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన- జిల్లా ఎస్పీ

**● క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి**
**● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS**






**నారాయణపేట, నవంబర్,24,(సమయం న్యూస్) :** నారాయణపేట: యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయనీ నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్పీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించి, స్వయంగా క్రికెట్ ఆడి ఆటగాళ్లతో కలిసి క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఎస్పీ బ్యాటింగ్ చేయడంతో స్టేడియంలో హర్షధ్వానాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ…"క్రీడలు క్రమశిక్షణ, టీమ్‌వర్క్, సహనాన్ని పెంపొందిస్తాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయి. యువతలో ప్రతిభను వెలికితీయడం, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ముఖ్యమని" అన్నారు. ఈ ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా వ్యాప్తంగా 30 టీమ్స్ పాల్గొంటుండటంతో పాటు మీడియా రెవెన్యూ, పోలీసు, మీడియా, డాక్టర్లు, లాయర్ కూడా పాల్గొనడం విశేషం. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువత టీమ్‌లు పోటీపడుతున్న ఈ వేదిక ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు, ఫ్రెండ్లీ వాతావరం అలవడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ క్రీడాస్ఫూర్తిని, నైతిక విలువలను, శాంతి–పరస్పర గౌరవ భావనను పాటించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, క్రీడల వైపు దారి చూపడం ఇప్పుడు అత్యవసరం. ఇలాంటి కార్యక్రమాలు వారికి సరైన దృక్పథం, ఆరోగ్యకరమైన జీవనశైలి అందించడానికి గొప్ప సాధనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై లు, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు మరియు యు–వత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచితంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ

**● ప్రతి ఆడపడుచు సంతోషంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**
**● నారాయణపేట లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో వీసీలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**




**నారాయణపేట, నవంబర్,24,(సమయం న్యూస్) :** సోమవారం హైదరాబాదు నుంచి ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ములుగు నుంచి మంత్రి సీతక్క, ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ సంక్షేమ పథకాల అమలు, ఇటీవల చేపట్టిన కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా జరుగుతోందని, చాలామంది మహిళలు చీరల నాణ్యత, డిజైన్ బాగుందని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు రూ.304 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆయా నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలపై గణాంకాల తో సహా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, మంగళవారంలోగా పంపిణీ పూర్తి చేయాలన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొనేలా చూడాలన్నారు. అర్హులైన వారికి రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నారాయణపేట లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబ ంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. అలాగే మంగళవారం నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ వీసీ లో డీ ఆర్డీ ఏ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష

**కొత్తగూడెం నవంబర్24( సమయం న్యూస్). :** పోక్సో కేసులో నిందితుడికిఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1,000 రూపాయల జరిమానాను విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్ జడ్జి, అదనపు ఇంచార్జి) ఎస్. సరిత సోమవారం తీర్పును వెలువరించారు. బూర్గంపాడు మండలం,సారపాక గాంధీనగర్ కు చెందిన మైనర్ అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు అను వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడినట్లు 2020 డిసెంబర్ 12వ తేదీన ఫిర్యాదు అందుకున్న బూర్గంపాడు స్టేషన్ హౌస్ అధికారి బి.బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులో విచారణాధికారిగా అప్పటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కేఆర్కే ప్రసాదరావు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో మె–ుత్తం 10 మంది సాక్షులను విచారించిన పిదప నిందితుడు కల్తీ వెంకటేశ్వర్లుపై నేరం రుజువు కాగా ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మి,కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య,లైజన్ అధికారి ఎస్.వీరభద్రం,కోర్టు డ్యూటీ అధికారి మహమ్మద్ అక్రమ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా కలెక్టర్ కు పూల మొక్కను బహుకరించిన కల్లూరు ఏసిపి వసుంధర



**ఖమ్మం , నవంబర్ 24 : ( సమయం న్యూస్ )** కల్లూరు ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన వసుంధర యాదవ్, సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి , పూలమొక్కను అందించారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**బాన్సువాడ నవంబర్ 24(సమయం న్యూస్) :** పోతంగల్ మండలం PSR నగర్ గ్రామంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో పోతంగల్ మండల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కోటగిరి, పోతంగల్, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోచారం గారు మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చడమే కాకుండా త్వరలోనే ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 2,500 మంది విద్యార్థులు కులమతాలకు అతీతంగా ఒకే ఆవరణలో చదువుకునేలా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. కార్పొరేట్ స్థాయి విద్యా వాతావరణంతో ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు.

సుమారు 25 ఎకరాల్లో అడ్మినిస్ట్రేషన్ భవనాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, హాస్టల్ భవనాలు, సిబ్బంది నివాస సముదాయాలు, గ్రంథాలయం, డైనింగ్ హాల్, వివిధ క్రీడలకు మైదానాలు, వ్యాయామశాలలుఅన్ని ఆధునిక హంగులతో నిర్మించనున్నట్లు పోచారం వివరించారు.

## ఎన్నికలపై ప్రజలకు అవగాహన ఉండాలి

**● సీ ఐ ఉస్మాన్ షరీఫ్**



**ఖమ్మం ,నవంబర్ 24 : ( సమయం న్యూస్ ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రఘునాథపాలెం సీ ఐ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రఘునాథపాలెం మండలంలోని పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# పోలీస్ వాహనాల డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- హెడ్ క్వార్టర్స్ నందు పోలీసు వాహనాలను తనిఖీ చేసిన
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం నవంబర్24( సమాయం న్యూస్):** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు మరియు ఇతర అధికారుల వాహనాలను తనిఖీ చేశారు .జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు.దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు,డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు.ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ గారు ప్రత్యేకంగా పరిశీలించారు.పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు.ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి
- భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో
- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.



**భూత్పూరు నవంబర్24( సమయం న్యూస్).:** మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధు సూదన్ రెడ్డి అన్నారు.భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఆయన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళల శ్రేయస్సు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వడ్డీ లేని రుణాలు, మహిళ సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, ఐదు వందలకే గ్యాస్ సీలిండర్, మహిళ క్యాం టీన్లు, వడ్ల కొను గోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇం డ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మహిళలను ఆర్థిక ంగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్లు పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయిం చుకుందని తెలిపారు.అంతేకాక ప్రభు త్వం ఏర్పడ్డ సంవ త్సర కాలం లోనే ముఖ్యమంత్రి గారి నా యకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని గుర్తుకు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతే, మన ప్రజా ప్రభుత్వం అట్టి అప్పులకు 6000 వేల కోట్ల మిత్తి కట్టు కుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిం డర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని, దమగ్నాపూర్ 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 45 కోట్లతో పల్లమరి వద్ద ఏటిసి కాలేజ్ నిర్మించుకోబోతున్నామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉంటే వారి కు టుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని భావించి ముందుకు వెళ్తున్న మా ప్రభుత్వం పైమీ అండదండలు, ప్రేమ, ఆశీస్సులు ఉండాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పై భరోసా ,నమ్మకంతో ప్రభుత్వం మహిళల ను భాగస్వామ్యులు చేస్తూ చేపట్టడం జరుగుతుందని అన్నారు.బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి, జీవనోపాదుల పాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు .స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలోఅమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల మౌలిక వసతులు కల్పన రిపేర్ పనులు చేపట్టినట్లు తెలిపారు.మహిళలకు ఇంకా అవకాశాలు కల్పించేందుకు పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్యానెల్ లు ఏర్పాటు,మినీ గోదాం లేపట్ట నున్నట్లు తెలిపారుమహిళల గౌరవం పెంచేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు,18 సం.లు నిండిన ప్రతి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహిళలు పొదుపు సంఘాలను బాగా నిర్వహించి గ్రామం, మండలం,జిల్లాకు పేరు తేవాలని కోరారు.యాసంగి సబ్సిడీ విత్త నాల పంపిణీ చేశారు. మండల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సామాజిక భద్రతా పథకాల పై అవగాహన సదస్సులు

- గోడ ప్రతి ఆవిష్కరించిన కలెక్టర్



**మహబూబ్ నగర్( సమయం న్యూస్).:** జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరఫున 10 రోజుల పాటు నిర్వహించనున్న "అవగాహన సదస్సులు –) సామాజిక భద్రత పథకాలు" పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆవిష్కరించారు.వారి సంక్షేమం కోసం క్రింది సామాజిక భద్రతా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారుప్రధాన సంక్షేమ పథకాలు

ప్రమాద మరణ సహాయం – ₹10,00,000
సహజ మరణ సహాయం – ₹2,00,000
వైకల్య సహాయం – ₹%5 లక్షల వరకు
పెళ్లి కానుక %– ₹30,000
ప్రసూతి సహాయం – ₹30,000
హాస్పిటలైజేషన్ రిలీఫ్ – రోజుకు ₹300
నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం – ₹50,000

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సామాజిక భద్రతా పథకాల పై అవగాహన సదస్సులు 10 రోజుల పాటు తేదీ 24-11-2025 నుండి 03-12-2025 వరకు నిర్వహిస్తున్నట్లు ఉప కార్మిక కమిషనర్ ఎన్. చంద్ర శేఖర్ గౌడ్ వెల్లడించారుప్రతిరోజు ప్రధానంగాఅవగాహన సెషన్లు, మొబైల్ యాప్ డెమోలు,

రిజిస్ట్రేషన్ % రెన్యువల్ కౌంటర్లుబయోమెట్రిక్ వెరిఫికేషన్యూనియన్లు, కాంట్రాక్టర్లు, స్థానిక సంస్థలతో సమావేశాలు,నిర్మాణ ప్రాజెక్టుల్లో ఫీల్డ్ సందర్శనలుకార్మికుల ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందని తెలిపారుకార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవగాహన సదస్సులు, ప్రతి కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం అని తెలిపారు.అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధు సూదన్ నాయక్, సహాయ కార్మిక కమీషనర్ ఎం.డీ. అల్తాఫ్, సిబ్బంది పాల్గొన్నారు

## కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు

శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు:

రూ. 5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం
రూ. 5.01 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం
రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో 10 GP భవనాల నిర్మాణం
రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా మరియు విద్యుదీకరణ)
రూ. 1 కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన
రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.
రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం
రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు & కాంపౌండ్ వాల్స్ నిర్మాణం
రూ. 4.45 కోట్లతో సిసి రోడ్లు & భూగర్భ డ్రైనేజీలు (యుజిడిలు) నిర్మాణం
రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు &గ్రంథాలయ భవనాల ప్రారంభం
రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ
రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి.

**అల్లదుర్గ నవంబర్24( సమయం న్యూస్) :** మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.. అందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండలంలో రేగోడు ,టేక్మాల్ అల్లాదుర్గం రేగోడు మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మెదక్ ఆర్డీవో రమాదేవి జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్లు రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా అందించామన్నారు.ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ 13 కోట్ల రూపాయలను లక్ష 26 వేల కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో 9,000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, మహాలక్ష్మి ద్వారా మహిళకు ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాను మహిళల అందించి వారిని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీతో పండుగ వాతావరణం.. నెలకొందని చెప్పారు.మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి అనే కార్యక్రమం కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఉత్సవంలా పండుగలా ఊరూరా నిర్వహిస్తున్నామన్నారు.మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం. రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో

ముందుకు పోతుందన్నారు.మహిళా ఉన్నతి %-% తెలంగాణ ప్రగతి పేరిట 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, పట్టణ ప్రాంతాలలో మార్చి 1వ తేదీ నుండి వారం రోజుల పాటు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ నిలదొక్కుకునేందుకు మార్గం సుగమం చేసింది. రుణాలు అందించి.. చేయూత ఇస్తుంది అని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వెల్లడించారు. అనంతరం అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు.



జమ్మికుంట మండలం తనుగుల పరిధిలోని మానేరు నదిపై చెక్ డ్యామ్ ను పరిశీలిస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

# ఆబ్కారీ వ్యవస్థ మరింత బలోపేతం

- కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు స్థలాలు... భవనాలకు నిధులు : డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- ఆబ్కారీ వ్యవస్థ మరింత బలోపేతం
- కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు స్థలాలు... భవనాలకు నిధులు : డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- ఆబ్కారీ వ్యవస్థ మరింత బలోపేతం చేస్తాని, కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు స్థలాలు అందించి వాటికి నూతన భవనాల నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి నివేదిస్తామని
- శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.

**ఉప్పల్ నవంబర్,24( సమయం న్యూస్) :** ఉప్పల్ లో నాచారం, ఘట్ కేసర్ లలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఆప్కారి (ఎక్సైజ్ ) కార్యాలయాలను ప్రారంభించిన శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్తదితరులు.ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసింది : మహేందర్ రెడ్డి వీటిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 9 పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేస్తున్నాం : మహేందర్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించుకుందాం. వీటి నియంత్రిం చేందుకు వీటి మూలాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థ మరింత బలోపేతం ఎంతో అవసరం : మహేందర్ రెడ్డి మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం సాయి శక్తుల కృషి శంకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలి. కొత్తగా మంజూరైన ఆఖరి స్టేషన్ల భవనాల కోసం స్థలాలు, భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారిని సంప్రదించి మంజూరు చేయిస్తాం. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి : పట్నం మహేందర్ రెడ్డి

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్





**నిజామాబాద్, నవంబర్ 24( సమయం న్యూస్).** "మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐ.కే.పీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తీరును తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి పారదర్శకంగా, సజావుగా జరగాలని అన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవ ప్రదమైన రీతిలో ప్రభుత్వం తరపున మహిళలకు చీరను అందించాలని సూచించారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా, అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దత్త్రాద్రి, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

# పేదల గృహ కల నిజం

● ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి జూపల్లి





**ఆదిలాబాద్ నవంబర్24( సమయం న్యూస్).:** ఆదిలాబాద్ అర్బన్ మండలం అనుకుంట గ్రామంలో లబ్ధిదారులు బాస గంగమ్మ, ఆమె భర్త రమేష్‌కు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో దప్పులతో స్వాగతం పలికారు. అలాగే లబ్ధిదారులను మంత్రి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గృహం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లు నిర్మించి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరా గాంధీ కాలం నుంచే పేదల గృహ హక్కుల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇండ్లు నిర్మించని అర్హులకు బ్యాంకులు, శ్రీనిధి, మహిళా సంఘాల ద్వారా సులభ రుణాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఆదిలాబాద్ లో ఏర్‌పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ప్రకటించారు. గ్రామంలో రోడ్లు, వైకుంఠధామం, ఇతర ప్రజా అవసరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. ఇటీవలి వరదలతో నష్టపోయిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి త్వరితగతిన సహాయం అందేలా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, ఐటిడిఏ పీవో యువరాజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల రద్దు అప్రజాస్వామ్యం

● కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు టీడబ్ల్యూజేఎఫ్, హెచ్ యూజే ధర్నా

● చట్టాల పునరుద్ధరణ చేసేవరకు పోరుబాట: ఫెడరేషన్ నాయకులు రాంచందర్ బసవపున్నయ్య

**హైదరాబాద్ నవంబర్24( సమయం న్యూస్):** కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేంతవరకు కార్మికులు, జర్నలిస్టులు పోరాటం చేయాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ విద్యానగర్ లోని కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) ఆధ్వర్యంలో కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జర్నలిస్టుల ఐక్యత జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటలపాటు ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి. రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను గాలికొదిలేసి కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తున్నదన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేయడం అన్యాయమని చెప్పారు. వెంటనే లేబర్ కోడ్ల నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ... ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దుచేయడాన్ని ఖండించారు. ఇప్పటికే అనేక సమస్యలతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారీ, కొత్త లేబర్ కోడ్లతో సమస్యలు జఠిలమవుతాయని అన్నారు. జర్నలిస్టులు ఇప్పటికే కోడ్లు విఘాతంగా మారాయని వ్యాఖ్యానించారు. ధర్నా అనంతరం సెంట్రల్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిశ్వ భూషణ్ పృష్టికి ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు జీవన్మరణ సమస్య: జె వెంకటేష్

జర్నలిస్టులనుద్దేశించి కార్మిక సంఘం నేత జె వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాలు స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉన్నాయని గుర్తు చేశారు. కొత్త లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను నిర్ణయించే అధికారం యాజమానులు, ప్రభుత్వాల చేతుల్లో లేబర్కోడ్ ద్వారా పెట్టారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు కూడా ఇవ్వకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడున్న 8 పనిగంటల పనివిధానం పోయి 12 నుంచి 16 గంటల వరకు పెరుగుతుందని వివరించారు. ఓవర్టైమ్పై నిబంధనలు రూపొందించలేదని చెప్పారు. ఉద్యోగ భద్రతకు గ్యారంటీ లేదని చెప్పారు. ఈఎస్ఐ, పీఎఫ్ నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రభాకర్, గుడిగ రఘు, బి. రాజశేఖర్, జి. మాణిక్ ప్రభు, కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, గండ్ర నవీన్, దామోదర్, కార్యవర్గ సభ్యులు మణిమాల, హరిప్రసాద్, మేకల కృష్ణ, మధుకర్, రమేష్, సైదులు, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి. జగదీశ్వర్, హెచ్ యూజే నాయకులు లలిత, రమాదేవి, రత్నాకర్, తలారీ శ్రీనివాసరావు, జీవన్ రెడ్డి, రమేష్, కాలేబు, సర్వేశ్వర్ రావు, బ్రహ్మం, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.113 కోట్లు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేదు.

● కార్పొరేటర్ శ్రవణ్.

**హైదరాబాద్ నవంబర్24( సమయం న్యూస్) :** వివిధ డివిజన్లలో చెరువుల్లోకి మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. గుర్రపుడెక్క, దోమల సంఖ్య పెరుగుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.113 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు మొత్తం 38 చెరువుల్లో మురుగునీటిని డైవర్ట్ చేసి శుభ్రం చేయడానికి, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కేటాయించబడ్డాయి. ఈ నిధులు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సింది కేవలం ఒక సూత్రప్రాయ అంగీకారమే ృ అది కూడా ఇవ్వలేదు. ఫైళ్లు పెండింగ్ లో పెట్టి రూ.113 కోట్లు అలాగే నిలిపేశారు. ప్రజల ఆరోగ్యం చెరువుల శుభ్రతో రాష్ట్ర ప్రభుత్వానికి అసలు పట్టదా?ను అడిగినా స్పందన లేదు ృ అడిగితే కేసులు పెట్టడం మాత్రమే పనిగా పెట్టుకున్నారు. ఎన్నిసార్లు కి వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదు. వినతిపత్రాలు ఇస్తే పట్టించుకోరు ధర్నా చేస్తే వెంటనే కేసులు బనాయిస్తారు. బిజెపి కార్పొరేటర్లపై నిన్న జరిగిన పోలీసుల అమానుష వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మేము అడిగింది ఒక్కటే: "కేంద్రం ఇచ్చిన 113 కోట్లపై మీ చర్యలు ఏమిటి? పనులు ఎందుకు ప్రారంభించలేదు?" లేదంటే ృ లో ఉన్న విభాగాల పేర్లు చెప్పినా మేము వెళ్లిపోతామని చెప్పాం. ఇంత చిన్న ప్రశ్నకే యువనాయకులను పాశవికంగా కొట్టడం దుర్మార్గం. కార్పొరేటర్‌గా నుంచి ప్రజల కోసం నిధులు అడగటం మా హక్కు మాత్రమే కాదు ృ మా బాధ్యత కూడా. డ్యూటీ చేస్తున్న మమ్మల్ని ఇంత అమానుషంగా కొట్టడం అన్యాయం. కేంద్ర నిధులు ఎప్పుడు ఖర్చు చేస్తారు..? చెరువులను ఎప్పుడు శుభ్రం చేస్తారు..? గుర్రపుడెక్క పెరుగుతోంది దోమల సమస్య పెరుగుతోంది ఇన్ని సమస్యలు కనిపించినాకూడా రాష్ట్ర ప్రభుత్వం కదలట్లేదు. మేయర్, కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలి. నగరంలో 5ృ6 శాఖలుకానీ ఒక్కదగ్గరా నిధులు లేవు! ఒకే నగరంలో , కలెక్టర్లు, వాటర్ వర్క్స్ ఇన్ని శాఖలు ఉన్నా..

"డ్రైనేజ్ పైపులు మార్చండి" అంటే ృ నిధులు లేవు "గుర్రపుడెక్క తీసేయండి" అంటే ృ నిధులు లేవు, "మురుగునీటి శుద్ధీకరణ చేయండి" అంటే ృ నిధులు లేవు, "స్ట్రీట్ లైట్లు వేయండి" అంటే ృ నిధులు లేవు, ... మరి ఈ నగరంలో పని ఎవరు చేయాలి? నగర ప్రజలు టాక్స్ కడుతున్నారు కదా..? పరిపాలన నడవాలంటే ప్రభుత్వం పని చేయాలి. మేయర్ గారు, కమిషనర్ గారు, ముఖ్యమంత్రి గారు ృ దీనిపై మీ స్పందన ఎక్కడ?

ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం ఆగదు. ప్రజా సమస్యలపై, కేంద్ర నిధుల వినియోగంపై, నగర అభివృద్ధిపై ృ బిజెపి పోరాటం కొనసాగుతుంది.

# దివ్యాంగుల భవనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ నవంబర్24( సమయం న్యూస్) :** ఆదిలాబాద్ పట్టణం కైలాష్‌నగర్‌లో రూ .25 లక్షల వ్యయంతో నిర్మిం చిన దివ్యాంగుల సంఘ భవనాన్ని రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవ నాన్ని పరిశీలించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి పేర్కొ న్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపట్టి దివ్యాంగులకు విద్య, ఉపాధి, స్వయం సమర్ధతలో అవకాశాలు పెంపొందిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా నిర్మించిన సంఘ భవనం దివ్యాంగుల సేవా కార్యక్ర ˇమాలు, సమావేశాలు, శిక్షణలకు వినియోగప డు తుం దన్నారు. ఈ సందర్భంగా స్థానిక దివ్యాంగుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ భవనం నిర్మాణం చేపట్టిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుంది

## రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

**సోన్ నవంబర్24( సమయం న్యూస్) :** విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుందని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని బాలికల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలలో 13.50 లక్షల వ్యయంతో నెలకొల్పిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ను మంత్రి జూపల్లి, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి ప్రారంభించారు. విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ప్రారంభించిన మంత్రి, ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు పెంపుదల కొరకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందడమే కాకుండా, వారిలో విజ్ఞాన శాస్త్రం పై జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న కుతూహలం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ ల్యాబ్ ను చక్కగా ఉపయోగి, వారి పరిజ్ఞానం పెరిగేలా బోధనలు జరపాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ల్యాబ్ లో పొందుపరిచిన పరికరాల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతుందని అన్నారు.

**విద్యార్థులకు పరిజ్ఞానం అందించేందుకే విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటు:**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

విద్యార్థులకు సైన్సు పట్ల పరిజ్ఞానం పెంపొందేలా విద్యాబోధన అందాల అన్న ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను నెలకొలు ్పతున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్న తపన అలవరుతోందని వివరించారు. అంతకుముందు, 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాఠశాలకు సంబంధించి, పలు మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తులకు సంబంధించిన పనులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే కలెక్టర్, తదితరులు భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి అధికారులు విద్యార్థులు పుష్పగుచ్ఛాలను ఇచ్చి, ఎన్ సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీవో సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గువాహటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు

**ఘోర పరాజయం దిశగా టీమిండియా**
**పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు**
**201 పరుగులకే ఆలౌటైన భారత్**
**మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ**
**సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 26/0**




గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్‌రౌండ్ షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7x4, 1x6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహో (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2x4, 1x6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హార్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హార్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.

## గంభీర్ పేరుతో సోషల్ మీడియాలో గందరగోళం



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించారు. గంభీర్ పేరు, ఫోటోతో ఒక నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను సృష్టించి, అందులో ఆయన కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పోస్ట్ చేయడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపింది. ఇటీవల భారత జట్టు ప్రదర్శనపై, ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల సమయంలో మిశ్రమ ఫలితాలు వస్తున్న నేపథ్యంలో, సోషల్ మీడియాలో గంభీర్ పేరుతో ఉన్న ఒక ఖాతా నుంచి ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. "భారత జట్టు కోచ్ బాధ్యతల నుంచి నేను తప్పుకుంటున్నాను. నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు" అనే అర్థం వచ్చేలా ఆ పోస్ట్ ఉంది. అచ్చం గంభీర్ అధికారిక ఖాతాను పోలిన విధంగా ప్రొఫైల్ పిక్చర్, బయో ఉండటంతో చాలా మంది నెటిజన్లు, క్రికెట్ అభిమానులు ఇది నిజమే అని పొరపడ్డారు. దీంతో క్షణాల్లో ఆ పోస్ట్ వైరల్ అయ్యింది. జట్టు వరుస వైఫల్యాల కారణంగా గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నారని కొందరు అభిమానులు ఆవేదన వ్యక్తం చేయగా, మరికొందరు ఇది ఫేక్ న్యూస్ అని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పోస్ట్ చేసిన ఖాతాను నిశితంగా పరిశీలించగా, అది గంభీర్ అధికారిక ఖాతా కాదని తేలింది. గంభీర్ అధికారిక ఖాతాకు ఉండే 'వెరిఫైడ్ టిక్' లేకపోవడం, యూజర్ నేమ్‌లో చిన్నపాటి మార్పులు ఉండటాన్ని గమనించిన నెటిజన్లు.. ఇది సైబర్ కేటుగాళ్ల పనే అని నిర్ధారించారు. ఎవరో ఆకతాయిలు కావాలనే గందరగోళం సృష్టించడానికి ఈ పని చేశారని స్పష్టమైంది. ఇలాంటి సున్నితమైన సమయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి పేరుతో ఫేక్ న్యూస్ సృష్టించడంపై అభిమానులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తను గుడ్డిగా నమ్మవద్దని, అధికారిక ఖాతాల నుండి వచ్చే సమాచారాన్నే పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం గంభీర్ తన కోచ్ బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు.

## రొనాల్డో చిరస్మరణీయమైన గోల్



పురుషుల ఫుట్‌బాల్ ప్రపంచంలోనే అత్యంత గొప్ప ఆటగాళ్లలో ఒకరైన క్రిస్టియానో రొనాల్డో తన 40వ ఏట కూడా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ అభిమానులను అలరిస్తున్నాడు. సౌదీ అరేబియాలోని ప్రతిష్ఠాత్మక ఫుట్‌బాల్ క్లబ్ అల్ నాసర్ తరపున ఆడుతున్న క్రిస్టియానో రొనాల్డో.. సౌదీ ప్రో లీగ్ మ్యాచ్‌లో అల్ ఖలీజ్ జట్టుపై చిరస్మరణీయమైన గోల్‌తో మరోసారి వార్తల్లో నిలిచాడు. రియాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అల్ నాసర్.. అల్ ఖలీజ్‌పై 4-1 తేడాతో ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయం సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్లో అల్ నాసర్‌కు వరుసగా తొమ్మిదో విజయం కావడం విశేషం. క్రిస్టియానో రొనాల్డో ఆటకు వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని నిరూపించాడు. మ్యాచ్ ముగింపు దశలో చూపిన విన్యాసం ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోతుంది.మ్యాచ్ దాదాపుగా ముగిసి అల్ నాసర్ విజయం ఖాయమైన తరుణంలో ఇంజరీ టైమ్‌లోని 90ం6వ నిమిషంలో క్రిస్టియానో రొనాల్డో తన అసాధారణమైన బైసైకిల్ కిక్‌తో గోల్ చేశాడు. బైసైకిల్ కిక్ లేదా ఓవర్‌హెడ్ కిక్ అనేది ఫుట్‌బాల్‌లో అత్యంత క్లిష్టమైన కిక్‌గా పరిగణించబడుతుంది. ఆటగాడు గోల్‌పోస్టుకు వెన్ను చూపి, గాలిలోకి వెనక్కి పడుతూ, తన కాళ్లను సైకిల్ పెడల్స్‌ను తొక్కే విధంగా గాల్లో వేగంగా తిప్పుతూ బంతిని గోల్ వైపు కొడతాడు. దీనికి ఎంతో ఫిట్‌నెస్ కావాల్సి ఉంటుంది. నవాఫ్ బౌషాల్ ఇచ్చిన క్రాస్‌ను అందుకున్న రొనాల్డో.. తన 40 ఏళ్ల వయస్సులో కూడా యువకుడిలా గాలిలోకి లేచి ఈ ఫీట్‌ను పూర్తి చేయడం అభిమానులకు పండుగలా అనిపించింది. ప్రేక్షకులు కళ్లార్పకుండా ఆ దృశ్యాన్ని వీక్షించారు. సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్‌లో రొనాల్డోకు ఇది 10వ గోల్. అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో అతను అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నాడు. తన కళాత్మక గోల్‌తో ఉప్పొంగిన రొనాల్డో.. ఈ అద్భుతమైన క్షణాన్ని తన అభిమానులతో పంచుకునేందుకు వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశాడు. "ఉత్తమ శీర్షిక విజేతగా నిలుస్తుంది" అని పోస్ట్ చేసి, తన ఫాలోయర్‌లను ఈ గోల్‌కు సరిపోయే అద్భుతమైన శీర్షిక ఇవ్వమని కోరాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డో గోల్ చివరి మెరుపు మాత్రమే. అంతకుముందు జట్టు విజయం కోసం ఇతర కీలక ఆటగాళ్లు కృషి చేశారు. జోవో ఫెలిక్స్ 37వ నిమిషంలో అల్ నాసర్‌కు మొదటి గోల్‌ను అందించాడు. 42వ నిమిషంలో, బ్రెజిల్ యువ ఆటగాడు వెస్లీ మరో గోల్‌తో ఆధిక్యాన్ని పెంచాడు. అల్ ఖలీల్ తరపున మురాద్ అల్ హవ్సావీ 47వ నిమిషంలో గోల్ చేసి కాస్త ఉత్సాహాన్నిచ్చినా.. 77వ నిమిషంలో స్టార్ ఆటగాడు సాదియో మానే చేసిన గోల్ అల్ నాసర్ విజయాన్ని ఖాయం చేసింది. సౌదీ ప్రో లీగ్ 2025-26 సీజన్‌లో అల్ నాసర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. గతంలో 10 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన అల్ నాసర్ చివరిసారిగా 2018-19లో టైటిల్‌ను గెలుచుకుంది. గత మూడు సీజన్లలో రెండుసార్లు రెండో స్థానంలో నిలిచిన ఈ క్లబ్, ఈసారి రొనాల్డో సారథ్యంలో సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికి లీగ్ టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.




## ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ గుడ్‌బై!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్ ప్రారంభమయ్యే ప్రతిసారి.. ఎంఎస్ ధోనీకి ఇదే చివరి సీజన్ అంటూ అనేకసార్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కరోనా సంక్షోభం నుంచి అంటే 2020 నుంచి ధోనీ ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇచ్చాడు అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ఆయన గత ఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూనే వచ్చాడు. కానీ, 2026 ఐపీఎల్ సీజన్ మాత్రం తలా ధోనికి చివరిదని అంటున్నారు. అయితే ఇది పుకారు మాత్రం కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ వ్యక్తి ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అతని పేరు మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఇదే క్రమంలో ధోనిని ఈ సీజన్ ను రిటైన్ చేసుకున్నా.. కొత్తగా సంజూ శాంసన్‌ను రాజస్థాన్ జట్టు నుంచి సీఎస్కే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంజూ కొత్త కెప్టెన్ అవుతాడనే వార్తలు వస్తున్న వేళ.. ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ తెగ న్యూస్ వైరల్ అవుతుంది. ధోనితో పాటు మరికొందరు క్రికెటర్లకు ఇదే చివరి సీజన్ అంటూ చెబుతున్నారు. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్ తప్పనిసరి అంటూ వాదన వినిపిస్తుంది.ధోని 2026 ఐపీఎల్‌లో ఆడతాడని సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ధృవీకరించారు. అయితే ఇదే తన చివరి ఐపీఎల్ సీజన్ అంటూ బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని మోకాలి నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ సామ్సన్ సీఎస్కే కి మారడం చాలా కీలకంగా పరిగణిస్తున్నారు. వికెట్ కీపర్ స్థానంతో పాటు కెప్టెన్సీ నిర్వహించుకునేందుకు సంజూ పనికొస్తాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ధోనికి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్ మారబోతున్నాడని బలమైన సంకేతం సీఎస్కే యాజమాన్యం నుంచి వినిపిస్తుంది. ధోని కాకుండా, మరో ఇద్దరు సీనియర్ భారత ఆటగాళ్లకు ఇది చివరి ఐపీఎల్ సిరీస్ అయ్యే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో అట్టిపెట్టుకున్న ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ గత కొన్నేళ్లుగా మంచి ఫామ్‌లో లేడు. 2025 సీజన్‌లో అతను 7 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో పాటు అతని ఎకానమీ రేటు 11.80గా ఉంది. ఫిట్‌నెస్, వయస్సు కారణంగా ఇషాంత్ శర్మ 2026 సీజన్ తర్వాత రిటైర్ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. గతేడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నాయకత్వం వహించిన రహానే.. బ్యాటింగ్‌తో కొంతవరకు బాగా రాణించినప్పటికీ (12 మ్యాచ్‌ల్లో 390 పరుగులు) జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. దీంతో గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినా కొందరి సన్నిహితుల సమాచారం ద్వారా రహానే కూడా వచ్చే సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌కు వీడ్కోలు చెప్పనున్నారని సమాచారం. ఈ టోర్నీకి రిటైర్మెంట్ చెప్పి.. పూర్తిగా వన్డేలపై దృష్టి పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా రాబోయే వన్డే ప్రపంచకప్ టార్గెట్ పెట్టుకున్నట్లు అంటున్నారు.




## నవంబర్ 30 న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో జరగనున్నాయి. మొదటి వన్డే నవంబర్ 30న రాంచీలో, రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో, చివరి వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది.వన్డే సిరీస్‌కు భారత స్క్వాడ్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, అర్షదీప్ సింగ్



# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

## కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

శ్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.



## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

### శ్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



**ముంబై,నవంబర్24(ఆర్ఎన్ఎ):** సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.


## ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్లుగా రాజాసాబ్

### పాట విడుదల సందర్భంగా దర్శకుడు మారుతి ఎన్టీఆర్ అభిమానులకు క్షమాపణలు



ప్రభాస్ అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకానికి మించి 'ది రాజాసాబ్' ఉంటుందని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్'. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఈ చిత్రం విడుదలైన రోజు థియేటర్లు కేరింతలతో మార్మోగిపోవడం ఖాయమన్నారు. అందుకు తనదే హామీ అని చెప్పారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా కనిపించనున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక్కో అప్‌డేట్ ఇస్తోంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన పాట ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. ఇకపోతే మారుతి వివాదంలో చిక్కారు. మైక్ ముందు ఉంది కదా అని ఏదో ఒకటి అనేస్తున్నారు.. ట్రోల్స్ కు గురవుతున్నారు.. మళ్లీ తిరిగి క్షమాపణలు కోరుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పాడు. రిలీజ్ డేట దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మారుతీ.. రాజా సాబ్ నుంచి రెబల్ సాబ్ అంటూ సాగే సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో మారుతీ.. ఎన్టీఆర్ ని అవమానించడంటూ ఫ్యాన్స్ రచ్చ చేయడం మొదలుపెట్టారు. ఈ ఈవెంట్ లో మారుతీ మాట్లాడుతూ.. 'కాలర్ ఎగరేసుకుంటారు.. అట్లా చెప్పను. ఎందుకంటే అవన్నీ ఆ కట్ అవుట్ ముందు చాలా చిన్నవి అయిపోతాయి. నేను ప్రస్తుతం రెబెల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే చాలు ఎలాంటి డైరెక్టర్ అయిన టాప్ డైరెక్టర్ అయిపోతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ లో ఎన్టీఆర్ ఇలానే కాలర్ ఎగరవేసి తమ సినిమా హిట్ అవుతుందని చెప్పాడు. ఇప్పుడుమారుతీ ఎన్టీఆర్ నే అన్నాడని, తమ హీరోని పొగడడంలో తప్పు లేదు కానీ, వేరే హీరోతో కంపేర్ చేయడం .. ఆ హీరోని అవమానించడమే అని చెప్పుకొస్తున్నారు. ఇక ఈ విషయం పెద్దది కాకుండా మారుతీ ఆదిలోనే తుంచేశాడు. ఫ్యాన్స్ కి సారీ చెప్పి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాడు. ' ముందుగా నేను ప్రతి అభిమానికి హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం లేదా అగౌరవపరచడం నా ఉద్దేశ్యం కాదు. కొన్నిసార్లు మాటల ప్రవాహంలో మనం అనుకున్న మాటలు అనుకున్నట్లు రాకపోవచ్చు. నేను అన్న మాటలు వేరే విధంగా అర్థం చేసుకున్నందుకు నేను చింతిస్తున్నాను. ఎన్టీఆర్ గారి పట్ల మరియు ఆయన అభిమానులందరి పట్ల నాకు అపారమైన గౌరవం ఉంది. సినిమా పట్ల,మీ హీరో పట్ల మీరు చూపే ప్రేమకు నేను నిజంగా విలువ ఇస్తున్నాను. ఇది నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని మనస్ఫూర్తిగా చెప్తున్నాను. ఈ విషయాన్ని అభిమానులు అర్ధం చేసుకుంటారని ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.

## నటి శ్రద్ధాకపూర్‌కు గాయం



నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈతా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశా రు . ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**